తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016-9 తేదీ : 23.12.2016

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు)(కమ్యునికేషన్స్) 3216 పోస్టులు, యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (ఏ.ఆర్) (స్త్రీలు, పురుషులు) 1067 పోస్టులు, ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో వార్డర్ (పురుషులు) 240 పోస్టులు, వార్డర్ (స్త్రీలు) 25 పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.09.2016న జారీ చేయడం జరిగింది.

2. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టులో క్వాలిఫై కాలేకపోయిన అభ్యర్థుల నుంచి అనేక విజ్ఞప్తులు slrpb కు వచ్చాయి. యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు), వార్డర్ (స్త్రీలు, పురుషులు) పోస్టుల కోసం ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు01.12.2016 నుంచి 24.12.2016 వరకు వివిధ కేంద్రాల్లో ప్రారంభమయ్యాయి. ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టులో క్వాలిఫై కాలేకపోతే అప్పీలు చేసుకోవచ్చన్న విషయం తమకు తెలియదని చాలా మంది అభ్యర్థులు తెలియజేశారు. క్వాలిఫై కాకపోతే అప్పీలు చేసుకోవచ్చని అభ్యర్థులకు తెలియజేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రెస్‌నోట్స్ ద్వారా, పి.ఎం.టీ. కేంద్రాల్లో డిస్ ప్లే ద్వారా తెలియజేశాము.

3. ప్రిలిమినరీ రాతపరీక్ష తర్వాత ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో ఈ అభ్యర్థులు క్వాలిఫై కాలేకపోయినందువల్ల ఈ అభ్యర్థులందరికీ అంటే యస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు), వార్డర్ (స్త్రీలు, పురుషులు) పోస్టుల కోసం ధరఖాస్తులు చేసుకుని ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టులో క్వాలిఫై కాలేకపోయి, అప్పీలు చేసుకోలేకపోయిన ఈ అభ్యర్థులందరికీ అప్పీలు చేసుకుని పి.ఎం.టీ. టెస్టుకు హాజరయ్యే అవకాశం ఇవ్వబడుతోంది. ఇప్పుడు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టులో క్వాలిఫై అయితే ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులో అదేరోజు పాల్గొనవచ్చు. సర్టిఫికేట్లు వెరిఫై చేయించుకోవచ్చు. ఈ అప్పీలు క్రింద ఇవ్వబడిన నాలుగు కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుంది.

1. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలలో ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు కాల్ లెటర్ ఇవ్వబడిన అభ్యర్థులకు విశాఖపట్నంలో.
2. పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు కాల్ లెటర్ ఇవ్వబడిన అభ్యర్థులకు ఏలూరులో.
3. గుంటూరు, ఒంగోలు, నెల్లూరులలో ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు కాల్ లెటర్ ఇవ్వబడిన అభ్యర్థులకు గుంటూరులో.
4. కర్నూలు, వైయస్సార్ కడపజిల్లా, అనంతపురం, చిత్తూరులలో ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు కాల్ లెటర్ ఇవ్వబడిన అభ్యర్థులకు కర్నూలులో.

4. కాకినాడలో ఈవెంట్స్ ఇంకా కొనసాగుతున్నందువల్ల, 31.12.2016 వరకు కొనసాగుతాయి కాబట్టి, ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులకు కాకినాడలో రమ్మని కాల్ లెటరు ఇవ్వబడిన అభ్యర్థులు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ సూపరిండెంట్ గారిని కలిసి 31.12.2016కు ముందు ఎప్పుడైనా అప్పీలు దాఖలు చేయవచ్చు.

5. అభ్యర్థులు డిసెంబరు 26, 27, 28 తేదీలలో ఎప్పుడైనా ఉదయం 6 గం. నుంచి మధ్యాహ్నం 12గం వరకు అప్పీలు చేసుకోవచ్చు. తమ హాల్ టిక్కట్లు, ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్సు కాపీలు తగిన గెజిటెడ్ అధికారితో ఎటెస్ట్ చేయించినవి, ఆధార్‌కార్డు లేదా మరో గుర్తింపుపత్రం తీసుకుని రావాలి.

6. ఫిజికల్‌మెజర్‌మెంట్స్ టెస్టులో ఫెయిలైన తర్వాత అప్పీలు చేసుకున్న అభ్యర్థులు, అప్పీలు తర్వాత కూడా ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టులో క్వాలిఫై కాలేకపోయినవారు రెండవసారి అప్పీలు చేసుకునే అవకాశం లేదు. అలాగే ఫిజికల్ మెజర్‌మెంట్సు టెస్టులో

మాత్రమే అప్పీలుకు ఒకసారి అవకాశం ఉంది. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో అప్పీలుకు అవకాశం లేదు. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో మరో అవకాశం ఇవ్వడం లాంటిది కూడా లేదు.

7. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టుకు నిర్ధారిత ప్రమాణాలు, ఎత్తు, ఛాతి కొలతలు పురుషులకు, ఎత్తు, బరువు ప్రమాణాలు స్త్రీలకు స్పష్టంగా నోటిఫికేషనులో apslrp తెలియజేయడం జరిగింది. నిర్ధారిత ప్రమాణాలు ఉన్నదీ లేనిదీ చూసుకోవలసిన బాధ్యత అభ్యర్థులదే. నిర్దిష్ట పోస్టుకు నిర్వహించిన టెస్టు అభ్యర్థి ఆ పోస్టుకు క్వాలిఫై అవుతాడా లేదా అన్నది నిర్ధారించుకోడానికి జరుగుతుంది. అభ్యర్థి శారీరక ప్రమాణాలు రికార్డు చేయడానికి కాదు. మరేదైనా పోస్టులో అలా జరగవచ్చునేమో కాని ఈ పోస్టులకు కాదు. అందువల్లనే ఫిజికల్ మెజర్‌మెంట్స్ డాటాను తాజాగా తీసుకోవడమే జరుగుతుంది. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టులో ఒకసారి అప్పీలుకు అవకాశం కూడా అందుకే ఇవ్వడం జరిగింది.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్